# TNSET 2024

**Module Name : Telugu**
**Exam Date : 06-Mar-2025 Batch : 14:00-17:00**

| Sr. No. | Telugu |
|---|---|
| | PAPER II |
| 1 | నోమ్ చామ్‌స్కీ వాదానికి మూలమని భావిస్తున్న స్ఫోటవాదం ఉన్న గ్రంథం<br><br>A : మహాభాష్యం<br><br>B : వాక్యపదీయం<br><br>C : అష్టాధ్యాయి<br><br>D : తొల్కాప్పియం |
| 2 | కర్మచేత కర్త ఎవరిని ఉద్దేశిస్తాడో ఆ కారకం<br><br>A : అపాదానం<br><br>B : కరణం<br><br>C : అధికరణం<br><br>D : సంప్రదానం |
| 3 | అర్థసామ్యం రూపసామ్యం గలిగి పునరావృతమయ్యే పదరూపం<br><br>A : ఆవులేక<br><br>B : మేనమామ<br><br>C : తల్లిదండ్రులు<br><br>D : సగపాలు |
| 4 | నిబద్ధ పదాంశాలు విడగొట్టడానికి వీలుగా చేరే పదాంశాలుగల భాషలను ఇలా పిలుస్తారు.<br><br>A : సంయోగాత్మక భాషలు<br><br>B : బహుధా సంశ్లేషాత్మక భాషలు<br><br>C : ప్రత్యయాత్మక భాషలు<br><br>D : వీటితో సంబంధం లేని భాషలు |
| 5 | ఉక్తానుక్త దురుక్తానాం, చింతాయత్ర ప్రవర్తతే తం గ్రంథం_________ ప్రాహా:<br><br>A : నిరుక్తం<br><br>B : వార్తికం |

C : వేదం

D : ఉపనిషత్

6 భాషల పుట్టుకను బట్టి విటిని వివిధ కుటుంబాలుగా నిర్ణయించటాన్ని ఇలా గుర్తించారు.

A : జాత్యాశ్రితం

B : రూపాశ్రితం

C : పదపదాగం

D : విశ్లేషణాత్మకం

7 ఈ కింది వాటిని జతపరుచుము.

| | | | |
|---|---|---|---|
| (i) | భద్రిరాజు కృష్ణమూర్తి | (a) | భాషాశాస్త్ర సంగ్రహము |
| (ii) | బొడ్డుపల్లి పురుషోత్తం | (b) | ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు |
| (iii) | టి. భాస్కరరావు | (c) | తెలుగు భాషా చరిత్ర |
| (iv) | పి.యస్. సుబ్రహ్మణ్యం | (d) | భాషాశాస్త్ర పరిచయం |

A : 1a, 2b, 3c, 4d

B : 2a, 1b, 3c, 4d

C : 1c, 2d, 3a, 4b

D : 4a, 3b, 2c, 1d

8 మహాభాష్యం కర్త

A : పాణిని

B : పతంజలి

C : భర్తృహరి

D : కాత్యాయనుడు

9 ఒక భాషలోని పదాలను నిర్మాణాలను మరొక భాషలోనికి ఎరువు తెచ్చుకోడాన్ని ఏమంటారు ?

A : ప్రదానం

B : ఆదానం

C : మిశ్రమం

D : ప్రతిష్ఠాదానం

10 గ్రీకు భాషా నిర్మాణాన్ని వివరించే 'టెక్నే గ్రామాటిక్' గ్రంథకర్త :

A : అరిస్టాటిల్

B : జెనో

C : అరిస్టార్కస్

D : ద్రేక్స్

11 ద్రావిడ బాషలలో అమనుష్య బహువచన ప్రత్యయం వైభాషికంగా గల భాషలు

A : తమిళం, బ్రాహుయి

B : తమిళం, తెలుగు

C : తమిళం, కొండ

D : తమిళం, కువి

12 తాళ్ళు పదంలోని సంధి :

A : అచ్ సంధి

B : హల్ సంధి

C : అజ్ఝల్ సంధి

D : వైకల్పిక సంధి

13 కింది వాక్యములను జతచేయండి.

| | | | |
|---|---|---|---|
| (a) | నేను పుస్తకమును చదివితిని | (I) | అభావార్థకము |
| (b) | నీవు మిదువేని చదివెదను | (II) | విధ్యాద్వర్థకము |
| (c) | నేను పుస్తకమును చదువలేదు | (III) | భావార్థకము |
| (d) | నీవు పుస్తకమును చదువుము | (IV) | వికల్పార్థకము |

A : a-II, b-IV, c-III, d-I

B : a-I, b-III, c-II, d-IV

C : a-III, b-IV, c-I, d-II

D : a-IV, b-II, c-I, d-III

14 కింది వానిలో భూత ధాతుజ విశేషణం లోపించిన ద్రావిడ భాష

A : తమిళం

B : బ్రాహ్రుయీ

C : నాయకీ

D : గదబ

15 ఇయ్యవచ్చు పదం లోని క్రియా స్వరూపం

A : నిశ్చయార్థకం

B : సామర్థ్యార్థకం

C : అనుజ్ఞార్థకం

D : ఆమోదార్థకం

16 మూలభాషలోని వర్ణాలను పునర్నిర్మించడానికి ఉపయోగించే పద్ధతి

A : కాలానుసరణ పద్ధతి

B : తులనాత్మక పద్ధతి

C : వర్ణనాత్మక పద్ధతి

D : చారిత్రక పద్ధతి

17 మూల ద్రావిడ భాషలో చతుర్థీ విభక్తి ప్రత్యయం

A : ఇన్

B : క్క్

C : అన్

D : ఆఱు

18 తెలుగు తమిళ భాషల్లో పంచమీ విభక్తి ప్రత్యయాలు
(i) ఇన్
(ii) మీద
(iii) నుండి
(iv) మేల్

A : i మరియు iii

B : ii మరియు i

C : iii మరియు iv

D : iv మరియు ii

19 ఆంధ్ర శబ్దానికి జాతిపరంగా సంస్కృతంలో మొట్టమొదటి ప్రయోగం గల గ్రంథం

A : ఐతరేయ బ్రాహ్మణం

B : అగ్నిపురాణం

C : ఋక్ సంహిత

D : ఆరణ్యకాలు

20 పదములను నామము, ఆఖ్యాతము, ఉపసర్గము, నిపాతము అని విభాగించిన గ్రంథం

A : యాస్కుని నిరుక్తము

B : పాణిని అష్టాధ్యాయి

C : పతంజలి మహాభాష్యం

D : భర్తృహరి వాక్యపదీయం

21 నన్నయ ఆంధ్రీకరణలో భీముని భోజన విషయం-ఏ లక్షణంగా పరిగణించవచ్చును ?

A : యథామూలకథ

| | |
|---|---|
| | B : మూల సంక్షేపణము |
| | C : అన్యథా ప్రకల్పనము |
| | D : మూల విస్తరణము |
| 22 | విజయనగర రాజ్యాన్ని సందర్శించిన విదేశీయుల దేశాలను జతపరచండి.<br>(a) అబ్దుల్ రజాక్ (I) ఇటలీ<br>(b) దా ర్తే బార్బోసా (II) ఇటలీ<br>(c) ని కో లో కొంటి (III) పారశీకం<br>(d) లుడోవికో డే వార్దెమా (IV) పోర్చుగీసు<br><br>A : a-I, b-III, c-II, d-IV<br><br>B : a-II, b-III, c-I, d-IV<br><br>C : a-III, b-IV, c-I, d-II<br><br>D : a-I, b-II, c-IV, d-III |
| 23 | "స్త్రీ నిమిత్తమైన ప్రాకృత నరుల కలహము, అదివాచా యుద్ధము. ఇతివృత్తమునకు నిమిత్తమైన స్త్రీ పాత్ర యొక్క రోదనము వలన కరుణరస ముండును". ఇది దశరూపకాలలో ఏ రూపకానికి వర్తిస్తుంది ?<br><br>A : నాటకము<br><br>B : అంకము<br><br>C : వీధి<br><br>D : ప్రహసనము |
| 24 | సరైన జతను గుర్తించండి.<br>చారిత్రకాశముల బాహుళ్యము గల పురాణములు<br><br>A : మత్స్య మరియు కర్మ పురాణము<br><br>B : వామన మరియు మార్కండేయ పురాణము<br><br>C : బ్రహ్మాండ మరియు వాయుపురాణము<br><br>D : వరాహ మరియు విష్ణుపురాణము |
| 25 | పింగళి సూరన కళాపూర్ణోదయములోని పాత్రలను గుర్తించండి.<br>(i) ప్రవరుడు<br>(ii) కలభాషిణి<br>(iii) మణికంధరుడు<br>(iv) ప్రహ్లాదుడు<br><br>A : (i), (ii) మాత్రమే<br><br>B : (ii), (iii) మాత్రమే<br><br>C : (iii), (iv) మాత్రమే<br><br>D : (iv), (i) మాత్రమే |

| | |
|---|---|
| 26 | ఏ శాసనంలో మొదటగా చంపూ మార్గము కనిపిస్తున్నది ?<br><br>A : అద్ధంకి శాసనము<br><br>B : కందుకూరి శాసనము<br><br>C : ధర్మవరం శాసనము<br><br>D : అరుంబాక శాసనము |
| 27 | కథానాయకుడు ఏ ఫలమును అపేక్షించి ఔత్సుక్యముతో పురుషకారము నెరపుటకు ఉపక్రమించునో యౌత్సుక్యమును ప్రదర్శించెడి కథా భాగము.<br><br>A : ఆరంభము<br><br>B : ప్రాసంగికము<br><br>C : నిర్వహణ<br><br>D : అవమర్శము |
| 28 | ప్రథమ ఆంధ్రపురాణముగా ప్రసిద్ధిగాంచినది ;<br><br>A : నృసింహ పురాణము<br><br>B : బసవ పురాణము<br><br>C : మార్కండేయ పురాణము<br><br>D : శివ పురాణము |
| 29 | తెనాలి రామలింగ కవి రచించిన శైవ గ్రంథము :<br><br>A : బాల భాగవతము<br><br>B : సాంబోపాఖ్యానము<br><br>C : కాళహస్తి మహాత్మ్యము<br><br>D : ఉద్భటారాధ్య చరిత్రము |
| 30 | "తప్పులెన్నువారు తమ తప్పు లెరుగరు"..... ఈ పద్యం ఏ ఛందస్సులో ఉంది.<br><br>A : ఆటవెలది<br><br>B : తేటగీతి<br><br>C : కందం<br><br>D : గీతము |
| 31 | శిల్పదృష్టి కంటే శబ్దచిత్రాదుల పొంకము కంటె ఆవేశము ఉద్వేగము ఎక్కువగా కనపడు గేయములు రాసిన కవి.<br><br>A : దేవులపల్లి కృష్ణశాస్త్రి<br><br>B : దువ్వూరి రామిరెడ్డి |

C : అడవి బాపిరాజు

D : విశ్వనాథ సత్యనారాయణ

32 నాకవిత్వం కాదొక తత్త్వం
మరి కాదు మీరనే మనస్తత్త్వం
కాదు ధనిక వాదం, సామ్యవాదం
కాదయ్యా అయోమయం, జరామయం - కవితాఖండిక రచయిత

A : ఆరుద్ర

B : శ్రీశ్రీ

C : తిలక్

D : కుందుర్తి

33 శ్రీ శ్రీ' అభిసారికి కడసారి' గేయం దేనిని సూచిస్తుంది ?

A : అధివాస్తవికతను

B : ఆత్మాశ్రయాన్ని

C : అభ్యుదయాన్ని

D : అంతుర్ముఖత్వాన్ని

34 శ్రీకాకుళ గిరిజనోద్యమంలో ప్రాణాలర్పించిన సుబ్బారావు పాణిగ్రాహికి అంకితం చేసిన విరసం కవితా సంకలనం :

A : ఝుంఝు

B : ఎక్స్‌రే

C : తెరవెనుక

D : నరుడో భాస్కరుడా

35 తెలుగు దైవము భద్రాద్రి పై నెలకొన్న రామయ్య అతని దర్శనము చేసె త్రోవ కాచిందికిన్నెరా! అను పంక్తులు రచించిన కవి.

A : చిలుకూరి నారాయణరావు

B : విద్వాన్ విశ్వం

C : విశ్వనాథ సత్యనారాయణ

D : దేవులపల్లి కృష్ణశాస్త్రి

36 కింది వానిని జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| (a) | మహాస్వప్న | (I) | యాదవరెడ్డి |
| (b) | నిగ్నముని | (II) | వీరరాఘవాచార్యులు |
| (c) | నిఖిలేశ్వర్ | (III) | కమ్మశెట్టి వెంకటేశ్వరరావు |
| (d) | జ్వాలాముఖి | (IV) | మానేపల్లె హృషికేశవరావు |

A : a-III, b-IV, c-I, d-II

B : a-I, b-III, c-II, d-IV

C : a-III, b-II, c-IV, d-I

D : a-II, b-I, c-IV, d-III

37 బహుపాత్రలకు ప్రదేశం వీలుకాని సాహితీ ప్రక్రియ :

A : కథానిక

B : నవల

C : నాటకం

D : యక్షగానం

38 గజల్ లో పల్లవిని ఏమని పిలుస్తారు ?

A : తఖల్లుస్

B : మత్లా

C : మక్తా

D : పల్లవి

39 ఆకులో ఆకునై పూవులో పూవునై
కొమ్మలో కొమ్మనై..... ఈ వర్ణన ఎవరిది

A : పింగళి కాటూరి

B : దేవులపల్లి కృష్ణశాస్త్రి

C : ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి

D : దువ్వూరి రామిరెడ్డి

40 ఆంధ్ర ప్రాంతంలో మొదటి అభ్యుదయ రచయితల సంఘం సభ ఎక్కడ జరిగింది ?

A : విజయవాడ

B : బాపట్ల

C : తెనాలి

D : గుంటూరు

41 ప్రాయంపు పడుచులఁబని గొంటివే దూదియనెడి పాటల
దేనె చినుకులీన....ననెను ఈ పాట ఎవరిని ఉద్దేశించినది ?

A : నూలువడుకు స్త్రీలను

B : గొబ్బిళ్ళు పెట్టు స్త్రీలను

C : జోలపాట పాడు స్త్రీలను

D : రాట్నం వడుకు స్త్రీలను

| | |
|---|---|
| 42 | ఏడ్చేవారి ఎడమ చేతి క్రింద కుళ్ళేవారి కుడి చేతికింద కూర్చోరాదు.<br><br>A : పౌరాణిక సామెత<br><br>B : నీతి బోధన సామెత<br><br>C : నిషేధ సామెత<br><br>D : ఉపమారూపక సామెత |
| 43 | "బొమ్మరిండ్లు జేయనగు కూళ్ళను వండుచు బొమ్మల పెండ్లి" చేయుదురని చెప్పిన కవి :<br><br>A : పాల్కురికి సోమన<br><br>B : తిక్కన<br><br>C : నన్నెచోడుడు<br><br>D : నాచన సోమన |
| 44 | మానవశాస్త్రం వెలుగులో కథా గేయాలను పరిశీలించి ఒక కొత్త పంథాను తెలుగు జానపద అధ్యయన విభాగంలో పరిచయం చేసినది ;<br><br>A : కోలవెన్ను మలయవాసిని<br><br>B : రావి ప్రేమలత<br><br>C : నాయని కృష్ణకుమారి<br><br>D : ఎమ్. కె. దేవకి |
| 45 | అద్భుత కథలన్నింటిలోకన్నా అధిక ప్రచారము పొందినది :<br><br>A : బ్రహ్మనాయుని కథ<br><br>B : కాటమరాజు కథ<br><br>C : బాలనాగమ్మ కథ<br><br>D : కాంబోజరాజు కథ |
| 46 | పురాణాలు విడగొట్టబడి ముక్కలుగా మారి కథలకు మూలమయ్యాయని సిద్ధాంతీకరించినది.<br><br>A : బి. రామరాజు<br><br>B : లిండాడే<br><br>C : మిల్లర్<br><br>D : గ్రీయ్ సోదరులు |
| 47 | ఆంధ్రుల నృత్య కళకు ఆధారాలు :<br><br>A : అమరావతి నాగార్జునకొండ శిల్పాలు<br><br>B : స్త్రీలపాటలు శ్రామిక గేయాలు |

| | |
|---|---|
| | C : బయలాట దొమ్మరాటలు<br><br>D : బంతాట గచ్చకాయలాట |
| 48 | సి.పి.బ్రౌన్ ఒక జంగమునితో పాడించి, రాయించి భద్రపరచిన జానపద కథా గేయం :<br><br>A : నాగమ్మ కథ<br><br>B : సర్వాయిపాపడి కథ<br><br>C : బొబ్బిలి కథ<br><br>D : కామమ్మ కథ |
| 49 | కథాగేయాల నుంచి గేయాలను వేరుచేసే గుణాలలో ముఖ్యమైంది :<br><br>A : ఆత్మాశ్రయ ధోరణి<br><br>B : పరాశ్రయ ధోరణి<br><br>C : పున:సృష్టి<br><br>D : వ్యక్త్యతీతం |
| 50 | జతపరచండి.<br>(a) డా.జి.యస్. మోహన్ — (I) జానపద కథా గేయములు<br>(b) డా. ఆర్.వి.ఎస్. సుందరం — (II) తెలుగు కన్నడ సామెతలు సమానార్థకాలు<br>(c) డా. నాయని కృష్ణకుమారి — (III) శ్రామిక గేయాలు<br>(d) డా. జి. లింగారెడ్డి — (IV) తెలుగు కన్నడ జానపద గేయములు<br><br>A : a-III, b-I, c-IV, d-II<br><br>B : a-II, b-IV, c-I, d-III<br><br>C : a-IV, b-II, c-III, d-I<br><br>D : a-I, b-IV, c-II, d-III |
| 51 | భక్తిని రసముగా పేర్కొనిన వారు ఎవరు ?<br><br>A : రూప గోస్వామి<br><br>B : భరతుడు<br><br>C : రుద్రటుడు<br><br>D : మధుసూదన సరస్వతి |
| 52 | అనుమాన సంప్రదాయ స్థాపకుడు :<br><br>A : వామనుడు<br><br>B : కుంతకుడు<br><br>C : మహిమభట్టు |

D : భరతుడు

53 ప్రతిపర్వ రసోదయముగల కావ్యోక్తులు అన్న ప్రశంస పొందిన దాశరథి రచన :

A : మహేంద్రోదయం

B : పునర్నవం

C : అమృతాభిషేకం

D : చిల్లర దేవుళ్లు

54 సరస్వతీ కంఠాభరణమున కావ్యము, శాస్త్రము, ఇతిహాసము, కావ్యశాస్త్రము, కావ్యేతిహాసము, శాస్త్రేతిహాసమని చెప్పినది :

A : జగన్నాథుడు

B : భోజుడు

C : భట్టుమూర్తి

D : విశ్వనాథుడు

55 జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| (a) | గుణసంప్రదాయం | (I) | వామనుడు |
| (b) | రీతి సంప్రదాయం | (II) | ఆనందవర్ధనుడు |
| (c) | ధ్వని సంప్రదాయం | (III) | దండి |
| (d) | వక్రోక్తి సంప్రదాయం | (IV) | కుంతికుడు |

A : a-III, b-II, c-IV, d-I

B : a-I, b-II, c-III d-IV

C : a-III, b-I, c-II, d-IV

D : a-III, b-IV, c-I, d-II

56 విమర్శకు కింది అర్థములు గలవు :
1. పరామర్శించుట
2.పరిశీలించుట
3. కంఠస్థము చేయుట
4. చర్చించుట

A : 1, 2, 3 మాత్రమే

B : 4, 3, 2 మాత్రమే

C : 1, 2, 4 మాత్రమే

D : 2, 3, 4 మాత్రమే

57 కింది వాటిని జతపరచుము.

| | | | |
|---|---|---|---|
| (a) | శృంగారము | (I) | క్రోధము |
| (b) | కరుణము | (II) | విస్మయము |
| (c) | రౌద్రము | (III) | శోకము |
| (d) | అద్భుతము | (IV) | రతి |

A : a-IV, b-III, c-I, d-II

B : a-II, b-IV, c-III, d-I

C : a-I, b-II, c-IV, d-III

D : a-III, b-I, c-II, d-IV

58 లలితకళలలో కనుల ద్వారా చూసి మాత్రమే ఆనందించేవి ఏవి ?

A : చిత్రలేఖనము, శిల్పము

B : కవిత్వము, నృత్యము

C : కవిత్వము, చిత్రలేఖనము

D : సంగీతము, శిల్పము

59 'భయం వేసింది' అనుమానం వేసింది' అర్థమైపోయింది వంటి క్రియాపద బంధాల నిర్మాణ వ్యూహ నిరూపణ అందించే కవిత :

A : అబార్షన్ స్టేట్‌మెంట్

B : బంది పోటు

C : పైటను తగలేయండి

D : వంటిల్లు

60 "విభావానుబావ వ్యభిచారి సంయోగాద్రస నిష్పత్తి:"-అని సూత్రీకరించినది ?

A : మమ్మటుడు

B : భరతుడు

C : భామహుడు

D : అభినవ గుప్తుడు

61 భర్తృధ్రువుని కుమారుడైన స్కందస్వామి రచించిన వేద భాష్యం

A : సామవేదం

B : కృష్ణ యజుర్వేదం

C : ఋగ్వేదం

D : శుక్ల యజుర్వేదం

62 కింది నదులకు ఋగ్వేదంలోని నదుల పేర్లతో జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| (a) | జీలం | (I) | అసిక్ని |
| (b) | బియాస్ | (II) | వితస్త |
| (c) | చెనాబ్ | (III) | పరుష్ణి |
| (d) | రావి | (IV) | అర్జికీయ |

A : a-I, b-III, c-II, d-I

B : a-III, b-I, c-IV, d-II

C : a-II, b-IV, c-I, d-III

D : a-IV, b-II, c-I, d-III

63 శతకత్రయమని ప్రసిద్ధి చెందిన నీతి శృంగార వైరాగ్య శతకాలను రచించిన కవి :

A : భర్తృహరి

B : కల్హణుడు

C : శ్రీహర్షుడు

D : కాళిదాసు

64 భాషలో ప్రౌఢత్వం, వాక్కులో ఉదారత, అర్థగురుత్వం వంటి గుణాలు మూర్తీభవించిన నాటక కర్త ;

A : కాళిదాసు

B : షేక్స్పియర్

C : భవభూతి

D : అరిస్టాటిల్

65 పంచతంత్ర కథల్లోని ఐదు తంత్రాల క్రమాన్ని గుర్తించండి.

A : మిత్రభేదం మిత్రలాభం కాకోలూకీయం లబ్ధప్రణాశం అపరీక్షిత కారకం

B : మిత్రలాభం మిత్రభేదం లబ్ధప్రణాశం అపరీక్షిత కారకం కాకోలూకీయం

C : మిత్రలాభం అపరీక్షిత కారకం మిత్రభేదం లబ్ధప్రణాశం కాకోలూకీయం

D : మిత్రభేదం కాకోలూకీయం అపరీక్షితకారకం మిత్రలాభం లబ్ధప్రణాశం

66 స్వర జ్ఞానానికి అవసరమైన స్వరాలు :

A : ఉదాత్త, అనుదాత్త, స్వరితములు

B : హ్రస్వాచ్చులు, దీర్ఘాచ్చులు, వక్రతమములు

C : అచ్చులు, హల్లులు, విసర్గలు

D : స్ఖాలిత్యం, భ్రష్టత, స్వరాధిక్యం

67 కిందివానిలో ఐదు నుండి పది అంకాలు గల రూపకాన్ని గుర్తించండి.

A : ప్రకరణం

B : వీథి

C : భాణం

D : ప్రహసనం

68 మృచ్ఛకటిక నాటకంలోని నాయకుడు

A : ఆర్యకుడు

B : రోహసేనుడు

C : శతరుడు

D : చారుదత్తుడు

69 భారతీయ సంగీత స్వరభేదములను నిర్దేశించిన గ్రంథం :

A : సామవేదం

B : అథర్వణవేదం

C : యజుర్వేదం

D : ఋగ్వేదం

70 శుక్లయజుర్వేద ప్రాతిశాఖ్య ప్రణీతం :

A : పాణినీ మహర్షి

B : కాత్యాయని ముని

C : కౌండిన్యముని

D : గౌతముడు

71 కొన్ని లక్షలమంది పాల్గొనే కరగ ఉత్సవం ఏ నగరంలో జరుపుకుంటారు ?

A : బెంగళూరు

B : హైదరాబాదు

C : చైన్నై

D : కలకత్తా

72 తెలుగు వారి చిత్రకళకు వన్నె తెచ్చిన కింది అంశాలను జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| (a) | ప్రమోద కుమార చటోపాధ్యాయ | (I) | బందరు జాతీయ కళాశాల ప్రిన్సిపాల్ |
| (b) | దామెర్ల రామారావు | (II) | సిద్ధార్థుని రాగోదమము |
| (c) | అడవి బాపిరాజు | (III) | రాజు మహేంద్రవరం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ |
| (d) | అస్వాల్ట్ జేమ్స్ కూల్డ్రే | (IV) | సముద్రగుప్తుడు |

A : a-I, b-II, c-IV, d-III

B : a-II, b-I, c-III, d-IV

C : a-III, b-II, c-I, d-IV

D : a-I, b-II, c-III, d-IV

73 భద్రాచల రామదాసుగా ప్రసిద్ధుడైన కంచెర్ల గోపన్నను ఖైదు చేసిన గోల్కొండ సుల్తాను :

| | |
|---|---|
| | A: ఇబ్రాహీం కుతుబ్ షా<br><br>B: మహ్మద్ కుతుబ్ షా<br><br>C: అబుల్ హసన్<br><br>D: జంషీద్ |
| 74 | తోకయెత్తి లంఘింపబోవు ఆకారముతోనున్న సింహము ప్రత్యక్షమగు గుహాలయాలను నిర్మించిన రాజవంశీయులు :<br><br>A: కళింగులు<br><br>B: రాష్ట్రకూటులు<br><br>C: శాతవాహనులు<br><br>D: విష్ణుకుండినులు |
| 75 | బ్రతుకమ్మ పండగ, బొడ్డెమ్మ పండగ అనేవి తెలంగాణా ప్రాంతంలో బాగా ప్రచారంలో వున్నాయని తెలిపిన జానపద పరిశోధకుడు :<br><br>A: నాయని కృష్ణకుమారి<br><br>B: తంగిరాల సుబ్బారావు<br><br>C: హరి ఆదిశేషువు<br><br>D: బి. రామరాజుగారు |
| 76 | పల్నాటి యుద్ధంలో ప్రధాన పాత్ర వహించిన బ్రహ్మనాయుడు అనుసరించిన మతం<br><br>A: జైనం<br><br>B: వీరశైవం<br><br>C: వైష్ణవం<br><br>D: బౌద్ధం |
| 77 | వేంగీ చాళుక్య వంశకర్త ఎవరు ?<br><br>A: జయసింహుడు<br><br>B: విమలాదిత్యుడు<br><br>C: శక్తివర్మ<br><br>D: విష్ణువర్ధనుడు |
| 78 | ప్రసిద్ధమైన రామప్ప ఆలయాన్ని నిర్మించినవారు :<br><br>A: రుద్రదేవుడు<br><br>B: ప్రతాపరుద్రుడు<br><br>C: గణపతిదేవుడు |

| | |
|---|---|
| | D : రుద్రమదేవి |
| 79 | దక్షిణ హిందూ దేశంలో సంస్కృత భాషకు, శిల్పకళకు అధిక ప్రోత్సాహాన్ని ఇచ్చిన రాజులు :<br>A : ఇక్ష్వాకులు<br>B : పల్లవులు<br>C : సాతవాహనులు<br>D : రేనాటి చోళులు |
| 80 | పెండ్లికాని లేబ్రాయపు బాలికలు ఆచరించే నోము ఏది ?<br>A : ఉదయ కుంకుమ<br>B : చిట్టిబొట్టు<br>C : కన్నెతులసమ్మ నోము<br>D : దంపతి తాంబూలము |
| 81 | నిషేదార్థకమగు నఞశబ్దం ఉత్తర పదముతో అన్వయించడాన్ని _________ అంటారు.<br>A : అనుదంతమ్<br>B : ఉదంతమ్<br>C : పర్యుదాసమ్<br>D : ఉపోత్తమమ్ |
| 82 | ఇంద్రవజ్ర వృత్త గణాలు :<br>A : త, త, జ, గగ<br>B : జ, త, జ, గగ<br>C : త, త, సల, గల<br>D : భల, నల, న, గగ |
| 83 | "పక్షులలో నొక్కటిమే సుకృతి అది ఇంద్రుని కంటే బరుని వేడదు"<br>A : పర్యాయోక్తాలంకారము<br>B : విశేషాలంకారము<br>C : కారణమాలంకారము<br>D : అప్రస్తుత ప్రశంసాలంకారము |
| 84 | వాక్యార్థ వృత్తి నిదర్శన, పదార్థవృత్తి నిదర్శన, సదసదర్థ బోధన రూప నిదర్శన అను గుణములున్న అలంకారాన్ని గుర్తించండి.<br>A : ఉపమాలంకారము |

| | |
|---|---|
| | B : స్వభావోక్తి అలంకారము<br>C : నిదర్శనాలంకారము<br>D : రూపకాలంకారము |
| 85 | 'బహుళము' అనగా (వరుసక్రమంలో)<br>1. నిత్యము<br>2. అప్రవత్తి<br>3. విభాష<br>4. అన్యకార్య ప్రవృత్తి<br>A : 1, 2, 3, 4<br>B : 4, 3, 2, 1<br>C : 2, 4, 3, 1<br>D : 1, 3, 2, 4 |
| 86 | అఁద్రుచు - విఁద్రుచు పదాలలో గల ప్రాసపేరు ?<br>A : సమలఘు ప్రాసము<br>B : వికల్ప ప్రాసము<br>C : ప్రాది ప్రాసము<br>D : త్రిపాసము |
| 87 | 'ఈ ప్రమత్త మధుప మెఱిఁగెడి నీ మోము<br>పంకజం బఁటంచుఁ బంకజంబొ" లోని అలంకారం :<br>A : దీపక అలంకారము<br>B : స్మృత్యలంకారము<br>C : దృష్టాంత అలంకారము<br>D : సందేహ అలంకారము |
| 88 | "ఓ కృష్ణుడా నీ కీర్తి హంసివలె ఆకాశ గంగయందు మునుకలిడుచున్నది" ఇందులోని అలంకారం :<br>A : రూపక అలంకారము<br>B : ఉపమాలంకారము<br>C : ఉత్ప్రేక్ష అలంకారము<br>D : అతిశయోక్తి అలంకారము |
| 89 | |

కింది పదాలకు లఘు గురువులతో జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| (a) | శ్రీనాథ | (I) | I I I |
| (b) | విభుడు | (II) | U I U |
| (c) | మాధవా | (III) | I U U |
| (d) | ముకుందా | (IV) | U U U |

A : a-IV, b-I, c-II, d-III

B : a-I, b-III, c-IV, d-II

C : a-III, b-II, c-I, d-IV

D : a-II, b-IV, c-III, d-I

90 సంస్కృత సమేతరమైన భాషను ఏమంటారు ?

A : తత్సమము

B : తద్భవము

C : దేశ్యము

D : ఆచ్చికము

91 పరిశీలన, విశదీకరణ, సంక్షిప్తీకరణ అనే కర్తవ్యాలను పాటించే పత్రికా ఉద్యోగి :

A : విలేఖరి

B : సంపాదకుడు

C : ప్రధాన ఉపసంపాదకుడు

D : ఉపసంపాదకుడు

92 ఆకాశవాణిలో వార్తా ప్రసారాలను వార్తా బులెటిన్ పేరుతో తొలిసారిగా ప్రసారం చేసిన రేడియో కేంద్రం :

A : మద్రాసు కేంద్రం

B : కలకత్తా కేంద్రం

C : ఢిల్లీ కేంద్రం

D : బొంబాయి కేంద్రం

93 సముద్రంలో 'చేపల వేట' అనే తాత్త్విక నవలకు మూలం :

A : For whom the Bell Tolls

B : The return of the native

C : Green Hills of Africa

D : The old man and sea

94 వాక్యంలో వ్యక్త నిర్మాణం వెనుక ఒక గుప్త నిర్మాణం ఉంటుంది. ఆ గుప్త నిర్మాణం కొన్ని పరివర్తన సూత్రాల ద్వారా వ్యక్త నిర్మాణం అవుతుంది అని చెప్పిన భాషాశాస్త్రజ్ఞుడు :

| | |
|---|---|
| | A: రోమన్ యూకబ్ సన్<br><br>B: యూజెన్ నైడా<br><br>C: నోయ్ చామ్స్కీ<br><br>D: జేమ్స్ హొూల్మ్స్ |
| 95 | తెలుగు ముద్రణ తెలుగు ప్రాంతంలో మొట్టమొదటగా ప్రారంభమైన స్థలం<br><br>A: కాకినాడ<br><br>B: విశాఖపట్నం<br><br>C: రాజమండ్రి<br><br>D: మచిలీపట్నం |
| 96 | భాషాశాస్త్రంలో, బైబిలు అనువాదంలో ప్రత్యేకమైన కృషి చేసిన వ్యక్తి :<br><br>A: త్రైన్‌జోనావ్<br><br>B: యూజిన్ నైడా<br><br>C: ఇతమ ఈవన్ జోహర్<br><br>D: T స్వారి |
| 97 | మూలకథతో పాటు వివిధ పాత్రల్ని వివిధ సన్నివేశాల్ని గ్రహించి రచయితలు తమకు నచ్చిన విధంగా అనువాద రచన చేయటం :<br><br>A: భావానువాద పద్ధతి<br><br>B: పదపదానువాద పద్ధతి<br><br>C: కథానువాద పద్ధతి<br><br>D: శ్రేణ్యనువాద పద్ధతి |
| 98 | 'నర్సింగ్ మదర్' అను ఆంగ్ల పదానికి తెలుగు అర్థం :<br><br>A: బాలెంత<br><br>B: మారుటితల్లి<br><br>C: నిండుగర్భిణి<br><br>D: సవతితల్లి |
| 99 | ఆంగ్లంలో గోల్డ్‌స్మిత్ రచించిన కావ్యాన్ని తొలితరంలో తెలుగులోకి అనువదించిన వ్యక్తి ;<br><br>A: బైరాగి<br><br>B: వీరేశలింగం పంతులు<br><br>C: శ్రీ శ్రీ |

| | |
|---|---|
| | D : సి.నా.రె. |
| 100 | 1949లో ప్రభుత్వరంగ సంస్థగా ఏర్పడిన మొట్టమొదటి భారతీయ వార్తా సంస్థ :<br><br>A : UNI<br><br>B : INFA<br><br>C : PTI<br><br>D : NIS |